క్లుప్తంగా

బాల్య వివాహాలను అరికట్టాలి



దిచ్‌పల్లి: బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జ్యోత్స్నదేవి అన్నారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. అనాథ పిల్లలను అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని తెలిపారు. అన్ని రంగాల్లో సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా మహిళలు రాణించాలని పేర్కొన్నారు. బాలల హక్కులకు ఎక్కడైనా భంగం వాటిల్లితే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సూపర్ వైజర్ టీక్ సింగ్, అంగన్ వాడీ టీచర్లు సునిత, శమంత, రేణ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మోపాల్: మండల కేంద్రంలో సోమవారం ఎస్‌హెచ్‌వో యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని 20 మందికి రూ.2500 జరిమానాలు విధించినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు.

మోపాల్‌లో గ్రామసభ



మోపాల్: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జాతీయ ఉపాధిహామీ పథకం పనుల ప్రణాళికపై గ్రామసభ నిర్వహించారు. ఉపాధిహామీ ఏపీవో సునీత, టెక్నికల్ అసిస్టెంట్ సరిత పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 2025–26 సంవత్సరానికి ఈత వనాలు, హార్టికల్చర్, ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడం, తదితర పనులు చేపట్టాలని తెలిపారు. జీపీ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



నిజామాబాద్ రూరల్: మండలంలో ఈనెల 6నుంచి జరిగే ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ అనిరుధ్, ఎంపీడీవో సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులతో, స్థానిక ఉపాధ్యాయులతో సోమవారం వారు జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యదర్శులతోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసుకుంటూ సర్వే కొనసాగించాలన్నారు. సర్వేకు సంబంధించిన నిబంధనలు, సూచనలు ఉపాధ్యాయులకు, కార్యదర్శులకు తెలియజేశారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం



మోపాల్: నిజామాబాద్ ఐదో డివిజన్‌లోని బోర్గాం (పి) శ్రీసాయి లక్ష్మీనగర్ లో ఏర్పాటు చేసిన 'ఓపెన్ జిమ్'ను స్థానిక కార్పొరేటర్ సందగిరి సౌజన్య రాజశేఖర్ రెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అంతేకాకుండా కాలనీ వాసులు అందరూ ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఓపెన్ జిమ్ సేవలను కాలనీ వాసులు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. కాలనీ అభివృద్ధికి సహకరించిన ఎంపీ అర్వింద్ ధర్మపురికి, కార్పొరేటర్ సందగిరి సౌజన్య రాజశేఖర్ రెడ్డికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఈగ శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, కోశాధికారి వినోద్, కాలనీ సభ్యులు బంటు దాసు, సందీప్, రజిన్, చంద్రు నాయక్, కిషన్, పల్లె శీను, శ్రీధర్, నాగప్ప, వెంకటేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేతో దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తాం

నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో చేపట్టనున్న కులగణన సర్వేతో దేశానికే రోల్ మోడల్‌గా మారుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో సమగ్ర కులగణన అనేది ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. కులగణనతో ప్రజల స్థితిగతులపై మెగా హెల్త్ చెకప్ వంటిదన్నారు. దీంతో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితిని కల్పిద్దామన్నారు. సామాజిక, ఆర్థిక, కుల సర్వేతో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత కల్పించడం జరుగుతుందన్నారు. గాంధీ కుటుంబం మాటంటే మాటేనని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే చరిత్ర ఉన్నదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి, ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.



నీలకంఠేశ్వరాలయం ఆవరణలో దీపారాధన చేస్తున్న భక్తులు



ఆకాశ దీపం వెలిగిస్తున్న అర్చకులు

వైభవంగా కార్తీక దీపోత్సవం

- శివనామ స్మరణతో మార్మోగిన నగరంలోని శైవక్షేత్రాలు
- ఆకాశ దీపారాధన, అభిషేకాలు నిర్వహించిన భక్తులు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని శైవక్షేత్రాల్లో సోమవారం కార్తీక మాసం సందర్భంగా దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి నగరంలోని నీలకంఠేశ్వరాలయం, శంభు లింగేశ్వర ఆలయం, మనోకామేశ్వరాలయం, లలితాదేవి ఆశ్రమాలయం, కోటగల్లిలోని భక్తమార్కండేయ ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. శివనామ స్మరణతో మార్మోగాయి. ఈసందర్భంగా ఆలయాల్లో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణల్లో మహిళలు, యువతులు దీపోత్సవం సందర్భంగా పిండి దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఆకాశ దీపారాధన నిర్వహించారు.




నీలకంఠేశ్వరాలయంలో భక్తుల రద్దీ



శంభునిగుడిలో..



నీలకంఠేశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



కనులపండువగా శివపార్వతుల కల్యాణం



నాందేవ్‌వాడలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



వేడుకల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, కాలనీవాసులు

నగరంలోని నాందేవ్‌వాడ ప్రాంతంలో కాలనీవాసులు సోమవారం శివపార్వతుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కాలనీవాసులు, ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం అనంతరం పల్లకీసేవ నిర్వహించారు. అలాగే సప్త ఋషి హారతి కార్యక్రమం నేత్రపర్వంగా నిర్వహించారు.



శంభునిగుడిలో దీపారాధన చేస్తున్న మహిళలు

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



హొన్నాజీపేటలో మాట్లాడుతున్న కిరణ్ కుమార్

ఇందల్వాయి/సిరికొండ/ధర్పల్లి: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఇందల్వాయి, సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని ఆదేశించారు.నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని కేంద్రాల ఇన్‌చార్జిలకు సూచించారు. విధుల్లో ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. నాణ్యతాప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డీఆర్డీవో సాయాగౌడ్, తహసీల్దార్ రవీంధర్‌రావు, ఎమ్మార్వైలు గంగరాజం, నాగన్న, సీసీ సత్యానంద్, ఎంపీడీవో బాలకృష్ణ, ఏపీఎం సునీత తదితరులు ఉన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి



దిలీప్‌కుమార్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు సమయపాలన పాటించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ సూచించారు. ఈమేరకు సోమవారం సర్క్యులర్ జారీచేశారు. ప్రతి ఉద్యోగి ఉదయం 10.30గం.ల లోపు కార్యాలయానికి చేరుకోవాలని, విధిగా రిజిస్టర్‌లో సంతకం చేయాలన్నారు. ఉదయం డ్యూటీలో ఉన్నవారు మధ్యాహ్నం 3గం.లకు తప్పకుండా సంతకం చేయాలన్నారు. ఉద్యోగులకు సంబంధించిన రిజిస్టర్ మేనేజర్ జనార్దన్ వద్ద ఉంటుందని, క్రమం తప్పకుండా కార్పొరేషన్‌లో పనిచేసేవారు డ్యూటీకి రాగానే ముందుగా రిజిస్టర్‌లో సంతకం చేయాలన్నారు. అటెండెన్స్ ప్రకారమే వారి జీతాలు చెల్లించడం జరుగుతుందన్నారు. పర్మినెంట్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేవారు సైతం రిజిస్టర్‌లో సంతకం చేయాలని ఆదేశించారు.

కమిషనర్‌ను కలిసిన రిటైర్డు ఉద్యోగులు



జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నగర మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌ను సోమవారం రిటైర్డు ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నాయకులు రవీందర్, భోజాగౌడ్, ఆశయ్య, జగత్‌రెడ్డి, గంగారాం, రాజేశ్వరన్, దయాకర్‌రావు, మురారి, స్వామిదాస్ ఉన్నారు.

ప్రభుత్వ బడుల సమస్యలను పరిష్కరించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాబ్యాసం అంధకారంలో కొనసాగుతుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి బడుల సమస్యలను పరిష్కరించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని కోటగల్లి బాలికల ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ బడులు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. టీచర్లు ఇష్టారాజ్యంగ సెలవులు తీసుకోవడం, తరగతి గదుల్లో లేకపోవడం పిల్లల హాజరు పట్టిక రెండు రోజుల నుంచి వేయకపోవడంపై మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యలు పరిష్కరించాలన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు మఠం పవన్, కృష్ణ, బాబీసింగ్, పల్నాటి కార్తీక్, ఎంఈవో సాయరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నేటి చిత్రం

సరస్వతినగర్‌లో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

చెత్తను తొలగించరూ!

నగరంలోని సరస్వతినగర్‌లో ప్రధాన రోడ్డు పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. గాలికి చెత్త మొత్తం రోడ్డంతా వ్యాపిస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలనీ కాలనీవాసులు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



జక్రాన్‌పల్లిలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నాయకులు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి మండల కేంద్రాల్లో సోమవారం ఆయన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తుందన్నారు. గత పాలకులకు కులగణన గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఈనెల 6న చేపట్టే సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. సర్వే పూర్తయిన వెంటనే డిజిటల్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, చిన్నారెడ్డి, మోత్యూరి నవీన్ గౌడ్, డీసీసీ డెలిగేట్ సుధాకర్, నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, రాజన్న, కంచెట్టి గంగాధర్, పోలసని శ్రీనివాస్, శాదుల్ల, ధర్మగౌడ్, వాసు, శామ్సన్, రాజేశ్వర్, మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు రామచందర్ గౌడ్, చింతల కిషన్, చిన్న సాయి రెడ్డి, నిట్ శేఖర్, బాల కిషన్, నర్సారెడ్డి, వినోద్, లక్ష్మణ్, అరుణ్, విఠల్ పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలి

డిచ్‌పల్లి: అపురూప శిల్పకళా నిలయంగా చారిత్రాత్మక ప్రసిద్ధి చెందిన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సూచించారు. టూరిజం అండ్ ఎండోమెంట్ అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే రామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం టూరిజం డెవలప్‌మెంట్‌లో భాగంగా బాసర జ్ఞానసరస్వతి ఆలయానికి వెళ్లే భక్తులు మార్గమధ్యలో డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, రూరల్ మండలం మల్కాపూర్ వద్ద గల అనంత పద్మనాభస్వామిఆలయం, అలాగే ప్రాజెక్టు రామడుగును సందర్శించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ జంగం శాంతయ్య, నేతలు అమృతాపూర్ గంగాధర్, చిన్నోల్ల నర్సయ్య, మునిపల్లి సాయిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సోమవారం వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి, స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు ఆందోళనకు దిగారు. ఈక్రమంలో హైదరాబాద్‌లో మాజీ సర్పంచ్‌లు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండ ఆయా గ్రామాల్లోని తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)


24 క్యారెట్స్	81,400	వెండి(కిలో)	1,00,000
22 క్యారెట్స్	75,110		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	35	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	90	120	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)–10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)–10.35,7.30 క – (తెలుగు) – 01.40 అమరన్ – (తెలుగు) – 4.30 భూల్ భులయ్య–3(హిందీ)–10.50
స్క్రీన్-3	అమరన్ – (తెలుగు) – 10.10, 1.20, 10.30 భూల్ భులయ్య–3(హిందీ)–4.40 క – (తెలుగు) – 7.30 అమరన్(తెలుగు)–10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	భూల్ భులయ్య (హిందీ)–9.35 4.10 సింగం అగైన్(హిందీ)–1.00, 7.35,10.45
స్క్రీన్-2	లక్కీ భాస్కర్(తెలుగు)–9.45,1.00, 4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)–9.25 క(తెలుగు)–12.35 7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)–3.50 భూల్ భులయ్యా (హిందీ)–10.30
స్క్రీన్-4	అమరన్(తెలుగు)–9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)–4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

సంక్షిప్తం

తెయూ వీసీకి సన్మానం



తెయూ(డిచ్‌పల్లి): తెయూ వీసీ యాదగిరిరావును సోమవారం తెలంగాణ యూనివర్సిటీ డాక్టరేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, ప్రధా న కార్యదర్శి రాహుల్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకుకు సోమవారం లయన్స్ సహరా ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు నటరాజశేఖర్ జన్మదినం సందర్భంగా స్నేహితులు, క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత కమ్మర్‌పల్లి

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నీ విజేతగా కమ్మర్‌పల్లి జట్టు నిలిచింది. రన్నర్‌గా కొండాపూర్ జట్టు నిలిచింది. విజేత జట్టుకు రూ.పదివేల నగదుతో పాటు ట్రోఫీని ఎస్సై ఎల్ రామ్ అందచేశారు. రన్నర్ జట్టుకు ఐదు వేల నగదుతో పాటు షీల్డు అందచేశారు. శ్రీధర్, జీవన్‌నాయక్, ఆకుల జగన్, సంతోష్‌నాయక్, బుచ్చన్న, ఫారూఖ్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన బాదావత్ కైలాస్ జాతీయస్థాయి అండర్ –17 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు.సోమవారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు విద్యార్థిని అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ

నిజామాబాద్ రూరల్: వరంగల్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 జూడో పోటీల్లో గుండారం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులు అంజలి, గాయత్రి ప్రతిభ చూపి, రజిత పతకాలు సాధించారు. సోమవారం విద్యార్థినులను గుండారం పాఠశాలలో హెచ్‌ఎం అమర్‌నాథ్ అభినందించారు.

గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు

నిజామాబాద్‌అర్బన్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డిరాజిరెడ్డిని రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం మర్యాదపూర్వకం కలిసి సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు మామిడ్యాల రవీందర్, జనరల్ సెక్రటరీ భోజాగౌడ్, కోశాధికారి ఆశయ్య, జగత్‌రెడ్డి, భూమాగౌడ్, గంగాకిషన్, లింగయ్య, అంజయ్య, శంకర్, గణేష్ పాల్గొన్నారు.

'హ్యూమన్ కంప్యూటర్' శకుంతల దేవికి నివాళి

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో సోమవారం ప్రపంచ ప్రసిద్ధ గణిత, ఖగోళ జ్యోతిష్య శాస్త్రవేత్త, 'హ్యూమన్ కంప్యూటర్' శకుంతల దేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందచేశారు.

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్ నాగారం: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన మాలెపు నవీన్ వైద్యచికిత్స కోసం సోమవారం నగరంలోని శ్రీలక్ష్మీచేయూత సేవాసమితి సభ్యులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ప్రధాన కార్యదర్శి అల్వాల లక్ష్మన్, తాటిశ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.